ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

● ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

సూరేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నిడమనూరు, నవంబర్ 26 : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సూచించారు. మండలంలోని సూరేపల్లి గ్రామంలో వెనిగండ్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌దే అన్నారు. ధాన్యం డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లో జమచేసి వారి ప్రయోజనాలను పరిరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పోలె దేవిడ్, సీఈఓ జి.రాఘవరావు, నాయకులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

చిట్యాలలో మొదలైన కూల్చివేతలు

● మార్కింగ్‌ను దాటి నిర్మాణాలు తొలగించడంపై స్థానికుల ఆగ్రహం

సర్వీసు రోడ్డు వెంట నిర్మాణాలను కూల్చి వేస్తున్న కాంట్రాక్టర్

చిట్యాల, నవంబర్ 26 : జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా పట్టణంలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను ప్రారంభమయ్యాయి. సర్వీసు రోడ్డు వెంట ఉన్న దుకాణాలకు మార్కింగ్ చేసిన హైవే అధికారులు, ఆ పరిధిలో ఉన్న నిర్మాణాలను తొలగించాలని సంబంధిత నిర్మాణాల వారికి తెలిపారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించటం, సర్వీసు రోడ్డు వెంట ఉన్న చిరు వ్యాపారులను అక్కడి నుంచి తరలించే పనులు చేపట్టారు. మంగళవారం సర్వీసు రోడ్డు వెంట గతంలో మార్కింగ్ చేసిన పరిధి బయట ఉన్న నిర్మాణాలను సైతం కూల్చివేసే పనులు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య నిర్మాణాలను తొలగిస్తున్నారు. అయితే పట్టణంలో నిర్మించే ఫ్లై ఓవర్ ఎంత మేర ఉంటుంది. దాని పరిధి ఎంత, దానికి ఎన్ని క్రాసింగ్‌లు ఇస్తారు అనే విషయమై హైవే అధికారులు స్పష్టత ఇవ్వక పోవడంతో ప్రజలు, దుకాణ దారులు అయోమయానికి గురవుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌ను వివరణ కోరగా ఫ్లైఓవర్ నిర్మాణం విషయమై తనకూ ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు


మాజీ సీఎం కేసీఆర్‌తో హరిప్రసాద్ నాయక్

మర్రిగూడ, నవంబర్ 26 : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఆంబోత్ హరిప్రసాద్‌నాయక్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. నియోజకవర్గంలో పార్టీ చేస్తున్న పోరాటాలపై కేసీఆర్‌కు వివరించారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన మాదిగ హక్కుల దండోరా నాయకులు

ఎమ్మెల్సీ కవితకు బొకే అందిస్తున్న దండోరా నాయకులు

మిర్యాలగూడ, నవంబర్ 26 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కవితను కలిసిన వారిలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మర్మముల మల్లేశ్, రాష్ట్ర అధ్యక్షుడు మొండికత్తి లింగన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లబ్ది నర్సయ్య, సామేలు, మహిళా కన్వీనర్ రేఖ, రోజ, గిరి ఉన్నారు.

ఎరువులు ఎమ్మార్పీకే విక్రయించాలి

● జేడీఏ శ్రవణ్‌కుమార్

ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న జేడీఏ

తిప్పర్తి, నవంబర్ 26 : విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను ఎమ్మార్పీకే విక్రయించాలని జేడీఏ పాల్వాయి శ్రవణ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని జంగారెడ్డిగూడెం, ఇండ్లూరు, తిప్పర్తి గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. యాసంగి సాగులో భాగంగా వరి నారు వేసిన రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నందున నారుమడి ఎర్రబారే ప్రమాదం ఉందని, రైతులు నారుమడిలో రాత్రి నీరు ఉంచి ఉదయం తీసివేయాలని సూచించారు. అవసరమైతే టార్పాలిన్‌ను మడిపై కప్పి ఉంచాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి బి. సన్నిరాజు, ఏఈఓలు, రైతులు ఉన్నారు.

ఎంజీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ఓయూ డాక్టరేట్

రామగిరి, నవంబర్ 26 : ఎంజీయూ ఇంజినీరింగ్ కాలేజి కంప్యూటర్ సైన్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న దాసరి సంధ్యారాణి ఓయూ నుంచి డాక్టరేట్ అందుకుంది. ఓయూ ప్రొఫెసర్ శ్యామల పర్యవేక్షణలో 'ప్రేమ్ వర్క్ ఫణ్ డిసీస్ డిటెక్షన్ యూజింగ్ కన్వల్యూషన్ న్యూరల్ నెట్‌వర్క్ బేస్డ్ క్లాసిఫికేషన్ ఇన్ టోమాటో లీవ్స్' అనే అంశంపై పరిశోధన చేసి గ్రంథం సమర్పించడంతో వర్సిటీ వారు పీహెచ్‌డీ అందించారు. డాక్టరేట్ పొందిన సంధ్యారాణిని మంగళవారం ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అభినందించారు.

మీటింగ్‌కు పిలిస్తే.. ఎవరూ రాలే

రాజకీయ పార్టీల నాయకులు రాక పోవడంతో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

చిట్యాల, నవంబర్ 26 : ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాల కోసం అధికారులు మంగళవారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి నాయకులెవరూ హాజరు కాలేదు. సమావేశానికి అన్ని పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలు తెలుపాలని అధికారులు ఒక రోజు ముందుగానే ఆహ్వానించినా వారు పట్టించుకోలేదు. ఓటరు లిస్టు తీసుకెళ్లటానికి రమ్మని పిలిచినా తర్వాత తీసుకెళతామని వారు సమాధానం చెప్పినట్లు తెలిసింది. మొత్తం 492 కొత్త ఓటర్లు నమోదైనట్లు ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి తెలిపారు.

నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

● ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

పెద్దవూర : సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నిడమనూరు/పెద్దవూర/గుర్రంపోడు/మాడ్గులపల్లి, నవంబర్ 26 : నాగార్జునసాగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో, పెద్దవూర మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గుర్రంపోడ్ మండలంలోని చామలోనిబావి గ్రామంలో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. మాడ్గులపల్లి మండలం కన్నెకల్‌లో అంగన్‌వాడీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదన్నారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి కృష్ణవేణి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, పీఆర్ డీఈ రామాంజనేయులు, ఎంపీడీఓ వెంకటేశం, ఏఈ సాయిప్రసాద్, నాయకులు యడవల్లి వల్లభ్‌రెడ్డి, ముంగి శివమారయ్య, గండికోట యాదగిరి, ఆలంపల్లి మైసయ్య, చర్క శ్రీను, కోట్ల సైదయ్య, కంచి పాపయ్య. పెద్దవూరలో మండల ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంఈఓ తరి రాము, కేజీబీవీ ఎస్ఓ జ్యోస్న, నాగలక్ష్మి పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

● సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ నాయకులు

హాలియా: ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వివిధ కార్మిక సంఘాల నాయకులు

హాలియా, నవంబర్ 26 : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మంగళవారం హాలియాలో సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు అవుతాసైతులు, అన్వర్ మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాదిల వెంకన్న, షేక్ సయ్యద్‌హుస్సేన్, కోరే రమేశ్, దంతాల యాదయ్య, శ్రీను, వెంకట్ రెడ్డి, వెం కటేశ్వర్లు, లక్ష్మయ్య, యూసుఫ్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో కార్మికుల నిరసన

నార్కట్‌పల్లి : సీఐటీయూ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, నాయకులు జాల యాదమ్మ, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, కుమ్మరి శంకర్, రవి, అర్ధం శ్రీనివాస్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంపీడీఓ మృతికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల సంతాపం

నల్లగొండ సిటీ, నవంబర్ 26 : బీఆర్ఎస్ రైతు విభాగం కనగల్ మండలాధ్యక్షుడు ఎర్రబెల్లి నర్సిరెడ్డి సమీప బంధువు రిటైర్డ్ ఎంపీడీఓ ఏమిరెడ్డి నర్సింహారెడ్డి మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పట్టణంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న నర్సింహారెడ్డి ఇట్టికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కనగల్ మండల సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవ్‌రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, నాయకులు మెరుగు గోపి, శంకర్ ఉన్నారు.

ఏరియా ఆస్పత్రి రోగులకు అల్పాహారం

మిర్యాలగూడటౌన్, నవంబర్ 26: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు పాల్గొని రోగులకు, వారి బంధువులకు అల్పాహారం అందించారు. మిర్యాలగూడ భాస్కరాక్లబ్ సభ్యుడు గోపారపు లక్ష్మయ్య తన పుట్టినరోజు సందర్భంగా 300మందికి అల్పాహారం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాశెట్టి శ్రీనివాస్, ఏచూరి మురారి, భాగ్యలక్ష్మి, లింగయ్య, బీఎం నాయుడు, సైదులు పాల్గొన్నారు.

మార్కెట్ మాజీ డైరెక్టర్ మృతికి భాస్కర్‌రావు సంతాపం

దామరచర్ల, నవంబర్ 26: మిర్యాలగూడ మార్కెట్ మాజీ డైరెక్టర్‌ర, మండలంలోని వాడపల్లి గ్రామానికి చెందిన వట్టిపు ఆశీర్వాదం(68) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మంగళవారం వాడపల్లికి వెళ్లి ఆశీర్వాదం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట డీసీఎంఎస్ వైస్ చైర్మన్ డి. నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎండీ యూసుఫ్, బైరం సంపత్, కె. వీరకోటిరెడ్డి, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, కె. నాగిరెడ్డి, చిట్టిపోలు సైదయ్య, లాల్‌అహ్మద్, పాచ్యూనాయక్, ప్రకాశ్‌నాయక్, ఆనంద్, రామిరెడ్డి పాల్గొన్నారు.

కోటమైసమ్మకు బోనాలు

బోనాలతో కోటమైసమ్మ ఆలయానికి వెళ్తున్న మహిళలు

నిడమనూరు, నవంబర్ 26 : మండలంలోని కోటమైసమ్మ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి బోనాలు సమర్పించారు. శివ సత్తుల పూనకాల నడుమ మహిళలు బోనాలతో ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం దీపోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ నవీన్ కుమార్, ఫౌండర్ ట్రస్టీ చౌటి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆది, గురువారాల్లో ముత్యాలమ్మ దర్శనాలు

● ఆలయ చైర్మన్ యోగానందం

ముత్యాలమ్మకు సారె సమర్పిస్తున్న ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు

నకిరేకల్, నవంబర్ 26 : నకిరేకల్ పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయంలో ప్రతి ఆది, గురువారాల్లో అమ్మవారి దర్శనాలు కొనసాగుతాయని ఆలయ చైర్మన్ గంగాధర యోగానందం తెలిపారు. మన అమ్మ..మన సారె కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రొగ్రాం అధ్యక్షులు రావిరాల కవితాఅశోక్ అమ్మవారికి సారె సమర్పించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర పద్మా కృష్ణమూర్తి, కమిటీ అధ్యక్షురాలు రావిరాల కవిత, ప్రధాన కార్యదర్శి చెల్ల రమ, కోశాధికారి మూడుదుడ్ల వెంకటలక్ష్మి, గర్రె ఝాన్సీ, వసంత పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT HYDERABAD
F.A. NO: 51 OF 2024
Between:
FORTUNE INTEGRATED ASSETS FINANCE LIMITED, Rep by Managing Director AND Others.
...Appellant
AND
Manuka Sridhar Reddy and another
...Respondents
To
1) Manuka Sridhar Reddy (Respondents No. 1 and 2), S/o. M.Narsi Reddy, about 45 Years, Occ: Driver, R/o. # 3-111/2, Donipamula Village, Chandoor Mandal, Nalgonda District-508 255.
Present Address: #2-93, Raviryala, Maheshwaram, Ranga Reddy District.
2) Smt. Meena Devi Jain W/o. Mahender Jain, Aged about: 50 years, Prop: M/s. Chandana Associates, & a Revenue Sharing Partner
M/s. Fortune Integrated Assets Finance Limited, Office at # 4-1-1235, Ground Floor, G-1, Rehman Plaza, Boggulakunta, Hyderabad.
Please take notice that, the above appeal filed against you under SECTION 41 OF THE CONSUMER PROTECTION ACT-2019 and the said case is posted to 17-12-2024 for your appearance. Hence, you shall appear before the above said Court on 17-12-2024 at 10-30 AM either in person or through your counsel, otherwise the matter will be decided as per law.
// BY ORDER OF THE COURT //
V.SANTOSH, A.PARSHURAM, S.SHIVA KUMAR, Advocates
Ph: 8885600483
Off: Flat No. 408, 6th Floor, M/s Shobha Pavani Apartment, "A" Block, Door No. 1-9-1114 to 1117, Opp. Andhra Mahila Sabha Hospital, Vidhya Nagar, Hyderabad-500 044.

ప్రకటన
నా క్లయింటు అయిన మర్నేని అంజేలమ్మ, భర్త గోరంట్ల బాలరాజు, వయస్సు . 53 సం., నివాసం H.No. 4-11-499/8/12, చైతన్యపురి కాలనీ, నల్గొండ టౌన్ & జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా అంజేలమ్మ కొనుగోలు చేసినటువంటి ఇంటి యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం.4632/2022, దాని యొక్క లింకు దస్తావేజు నెం. 7110/1987, dated: 29-10-1987, SRO-Nalgonda ద్వారా సంక్రమించినది. ఇట్టి లింకు దస్తావేజు ఇంటి నుండి D.V.K రోడ్డు కి బండి మీద వెలుచుండగా మార్గమధ్యములో పోయినది. ఇట్టి విషయమై నల్గొండ టౌన్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తూ నమోదు చేసినారు సదరు ఆస్తి యొక్క వివరములు ఇంటి నం. 4-11- 499/8/12, ప్లాట్ నెం. 27, సర్వే నం. 668, విస్తీర్ణం 237.5 చదరపు గజములు = 198.55 చదరపు మీటర్లు వార్డ్ నం.4, బ్లాక్ నం.11, చైతన్యపురి కాలనీ, నల్గొండ టౌన్ & జిల్లా, సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం: సత్యనారాయణ గారి ప్లాట్, దక్షిణం: 25.00 వైడ్ రోడ్డు, తూర్పు: కౌసల్య గారి ప్లాట్, పడమర: లక్ష్మమ్మ గారి ప్లాట్, ఎవ్వరికైనను పై దస్తావేజు దొరికినచో నా క్లయింటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్ లో సంప్రదించగలరు.
Dt: 25-11-2024, నల్గొండ.
సం/- **నాంపల్లిచంద్రశేఖర్** న్యాయవాది & నోటరీ
ఇ.నెం. 6-2-439/1, శ్రీనగర్ కాలనీ, నల్గొండ-508001. తెలంగాణ. Cell: 9440422393

ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

గుర్రంపోడ్, నవంబర్ 26 : మండలంలోని పాల్వాయి గ్రామానికి చెందిన అందుగుల లాస్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నది. ఆమె తండ్రి ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ కూతురుకు చికిత్స చేయించేందుకు ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం గ్రామానికి వెళ్లి లాస్య చికిత్స కోసం రూ.15వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సభ్యులు అన్వేశ్‌రెడ్డి, కేస నరేశ్, సాయిచంద్ర, రిషి, అంజి పాల్గొన్నారు.

మినీ గురుకులం తనిఖీ

త్రిపురారం, నవంబర్ 26: మండల కేంద్రంలోని గిరిజన మినీ గురుకులాన్ని మంగళవారం ఎంపీడీఓ విజయకుమారి తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ భారతికి సూచించారు. ఆమె వెంట ఎంఈఓ రవినాయక్, ఏఎస్ఓ దీప, ఉపాధ్యాయులు ఉన్నారు.

దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

● ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ రూరల్ : ఇద్దంపల్లి గ్రామంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట/కొండమల్లేపల్లి, నవంబర్ 26: దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మంగళవారం చందంపేట మండలంలోని పెద్దముని గల్ గ్రామంలో రూ.25లక్షలతో, కాట్రావత్‌తండాలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, కొండమల్లేపల్లి మండంలోని దొనియాల గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బిక్కునాయక్, పార్వతీచందునాయక్, మాజీ జడ్పీటీసీలు బుజ్జీలచ్చిరాంనాయక్, బాలూనాయక్, డీఈ జీవన్‌సింగ్, ఎంపీడీఓలు లక్ష్మి, ప్రవీణ్, శ్రీధర్, కొండమల్లేపల్లిలో డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయినీ జమునా మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణూధర్‌రెడ్డి, ఎంపీడీఓ బాలరాజరెడ్డి, డీఈ జీవన్ సింగ్, ఏఈ ఇందిర, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

దేవరకొండరూరల్ : ఇద్దంపల్లి నుంచి ఎర్రగుంటపల్లి వరకు రూ.2.70కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, అంగన్‌వాడీ, లైబ్రరీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలూనాయక్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీచైర్మన్ నాయిని జమునామాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ ఎంపీపీ జాన్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ అరుణాసురేశ్, ఎంపీడీఓ డానియల్, డీఈ లింగారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

● ఎమ్మెల్యే వేముల వీరేశం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్/నకిరేకల్, నవంబర్ 26 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాలలో బాల బాలికల హ్యాండ్ బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం రూ.12లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు, నకిరేకల్ మండలంలోని గోరెంకలపల్లి గ్రామంలోని పల్లె పకృతి వనంలో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, డీఈలు నర్సింహ, మహేశ్, మాజీ జడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహా, హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయ పుల్లయ్య, ఉపాధ్యక్షుడు ఎండీ.ఉస్మాన్, ఎస్ఐ రవీందర్, నకిరేకల్‌లో మండల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీడీ నర్సింహారావు, రిసోర్స్‌పర్సన్ మొయినొద్దీన్ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థిని మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

● బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్

నల్లగొండ సిటీ, నవంబరు 26 : గిరిజన విద్యార్థిని శైలజ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కట్టా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కనగల్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గురుకులంలో ఫుడ్ పాయిజన్‌తో శైలజ అనారోగ్యం పాలై 20 రోజుల పాటు ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చనిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 48 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారన్నారు. ఇవి ప్రభుత్వ హత్యలే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ మల్లేపల్లి అనిల్‌కుమార్, నాయకులు తలారి పరమేశ్, ఏండుకొండలు, కిరణ్, రాము, సాయి ఉన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుటే వ్యక్తిపై కత్తితో దాడి

● తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

కత్తిపోట్లకు గురైన మునినాయక్

తిరుమలగిరి సాగర్, నవంబర్ 26 : తిరుమలగిరి సాగర్ పోలీస్ స్టేషన్ ఎదుటే మంగళవారం దారుణం చోటు చేసుకుంది. వ్యక్తిపై నిందితుడు కత్తితో దాడి చేయడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కిచ్యాతండాకు చెందిన మునినాయక్ తన భార్యతో తరచూ మాట్లాడుతున్నాడని, అతను వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని ఆరోపిస్తూ అదే తండాకు చెందిన సబావత్ మోహన్‌నాయక్ నాలుగు రోజుల క్రితం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు విచారణ నిమిత్తం పోలీసులు ఇద్దరిని స్టేషన్‌కు పిలిపించారు. పోలీస్ స్టేషన్ ఎదుట ఇరువర్గాల వారు మాట్లాడుకునే సమయంలో ఆగ్రహించిన మోహన్‌నాయక్ కత్తితో మునినాయక్‌పై దాడి చేశాడు. దాంతో అతడికి వెన్నువెంట, కడుపులో గాయాలయ్యాయి. ఈ ఘటనతో పోలీసులు నివ్వెర పోయారు. వెంటనే కత్తిపోట్లకు గురైన మునినాయక్‌ను నల్లగొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మోహన్‌నాయక్‌ను అదుపులో తీసుకున్నారు. ప్రస్తుతం మునినాయక్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సాగర్ సీఐ బీసన్న తెలిపారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడరూరల్ : జాలబాయితండా పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ రూరల్/మాడ్గులపల్లి, నవంబర్ 26 : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని జాలుబాయితండాలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణానికి